పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# యేసు పన్నెండుమంది శిష్యులను ఎన్నుకొనుట

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus

దత్తత చేసుకున్న వారు: E. Frischbutter; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2014 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

యేసు ఆశ్చర్యకరమైన గొప్పకార్యాలు చేశాడు. వ్యాధిగలవారిని స్వస్థపరిచాడు. బాధింపబడినవారికి హృదయములో శాంతిని అనుగ్రహించి దేవుని వాక్యాన్ని వారికి ప్రకటించాడు.



అనేకమంది ప్రజలు ఆయనయొద్దకు స్వస్థతకొరకు మరియు సహాయము కొరకు వచ్చారు. వారిలోనుండి తనను వెంబడించుటకు, దేవుని పనిలో సహాయముగా ఉండుటకొరకు ఆయన పన్నెండుమందిని ఏర్పరచుకున్నాడు.





నీకున్న ముఖ్యమైన విషయాల గురించి నీవు ప్రార్థన చేస్తున్నావా? యేసు చేశాడు. ప్రశాంతమైన వాతావరణంలో కొండలమీద యేసు తండ్రికి ప్రార్థించాడు. సూర్యాస్తమయం వరకు ఆయన ప్రార్థనలో ఉన్నాడు.



ఆయన (యేసు) రాత్రి
అంతయు ప్రార్ధనలో
గడిపాడు.

ఉదయమైనప్పుడు ఆయన తనను విధేయతతో సేవించినవారిని పిలిచి వారిలోనుండి పన్నెండుమందిని ఆయన అపొస్తలులుగా ఎన్నుకున్నాడు.



యేసు మొదట ఇద్దరు అన్నదమ్ములను ఎన్నుకున్నాడు. వారిలో మొదటివాడు సీమోను పేతురు, రెండవవాడు ఆంద్రెయ. యేసు వారిని పిలిచినప్పుడు వారు చేపలు పట్టు పనిని విడిచిపెట్టి యేసును వెంబడించారు.



జెబెదయి కుమారులైన యాకోబు,
యోహానులు కూడా తమ వలలను
విడిచిపెట్టి యేసును వెంబడించారు.



మరియు ఆయన (యేసు) ఫిలిప్పు, బర్తొలొమయి, మత్తయి, తోమా, జెలోతే
అనబడిన సీమోను, అల్ఫయి కుమారుడగు యాకోబు, యాకోబు
సహోదరుడగు యూదా, మరియు యేసును
అప్పగించిన ద్రోహియైన ఇస్కరియోతు
యూదాలను కూడా ఎన్నుకొన్నాడు.





యేసు తన బోధను బండమీద కట్టిన గట్టి ఇంటిని పోలియుంటుందని చెప్పాడు. వానలు వరదలు వచ్చినప్పుడు ఆ ఇల్లు కూలిపోదు.

తన బోధను అంగీకరింపని వారి పరిస్థితిని ఇసుకమీద కట్టిన బలహీనమైన ఇంటితో పోల్చిచెప్పాడు. వరదలు వచ్చినప్పుడు ఆఇల్లు కూలిపోతుంది.



యేసు బోధించిన కొన్ని ఆజ్ఞలు కష్టమైనవి. “నిన్నుకుడిచెంపమీద కొడితే వారికి నీఎడమ చెంపను కూడా చూపించు”, “మీశత్రువులను ప్రేమించండి” అని ఆయన బోధించాడు.



వేషధారులైన యూదా
మతనాయకులవలె మనుష్యులకు
కనబడునట్లు కాకుండా రహస్యముగా
దేవునికి ప్రార్ధన చేయాలని యేసు
బోధించాడు.



తనను నమ్మువారికి దేవుడు
ఆహారమును బట్టలను అనుగ్రహిస్తాడని
యేసు చెప్పాడు. పక్షులకు ఆహారాన్ని,
పువ్వులను సైతం అందంగా అలంకరిస్తున్న
దేవుడు ఖచ్చితంగా తనను నమ్మువారికి
కావలసినవాటిని దయచేస్తాడు.





తాను ఏర్పరచుకున్న
పన్నెండుమందికి ఆయన అనేక
విషయాలను బోధించాడు. ఆయన
బోధించుట ముగించిన తరువాత
ఒక కుష్ఠరోగి తనను బాగు
చేయాలని యేసును వేడుకున్నాడు.



వారందరూ చూస్తుండగా యేసు
ఆ కుష్ఠరోగితో నేను నిన్ను
బాగుచేస్తాను అన్నాడు. ఆరోగం
అతన్ని విడిచిపెట్టింది. దేవుని
కుమారుడు మాత్రమే ఇలా
చేయగలడని ఆయన గొప్ప
బోధకుడని యేసు శిష్యులు
తెలుసుకున్నారు.

యేసు పన్నెండుమంది శిష్యులను ఎన్నుకొనుట

ఈ కథను మనము బైబిలులో

మత్తయి **4-7**, మార్కు **1**, లూకా **6**

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.